మత్తుకు యువత బానిస కావొద్దు

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, జూన్ 23 : యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల బారిన పడకుండా లైన్ డిపార్ట్‌మెంట్ పక డ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన నషా ముక్త్ భారత్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాలయాలు బస్టాండ్, ఆటో స్టాండ్ వంటి ప్రదేశాల్లో నిఘా ఉంచాలని, మత్తు పదార్థాల వచ్చే నష్టాలను విద్యాశాఖ, పోలీస్ అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా రూపొందించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సంతకాల సేకరణ బోర్డుపై సంతకాలు చేశారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీఆర్‌డీవో ఉమాదేవితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణిలో మొత్తం 90 ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ ఉమా మహేశ్వరరావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సత్వర అనుమతులు ఇవ్వాలి

వనపర్తి టౌన్, జూన్ 23 : జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహికులు దరఖాస్తు చేసుకుంటే నిబంధనల ప్రకారం అన్ని పరిశీలించి టీజీ ఐపాస్ ద్వారా సత్వర అనుమతులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీజీ ఐపాస్ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఔత్సాహికులు చేసుకున్న దరఖాస్తులను పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, విద్యుత్ శాఖ, పరిశ్రమల శాఖ, టౌన్ ప్లానింగ్, లేబర్ డిపార్ట్‌మెంట్ వంటి శాఖలు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ జారీ చేయాల్సి ఉంటుందని వాటిని స్క్రూటినీ చేసి నిబంధనలకు అనుగుణంగా ఉంటే వెంటనే నో అబ్జెక్షన్ జారీ చేయాలన్నారు. అన్ని పరిశీలించాక జిల్లాస్థాయి టీజీ ఐపాస్ ద్వా అనుమతులు ఇస్తారని తెలిపారు. ఎవ ఫైర్ మిల్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకుంటే మాత్రం సివిల్ సప్లయి అధికారి నుంచి సైతం నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. నేటి సమావేశంలో 24 దరఖాస్తులను పరిశీలించి 18 దరఖాస్తులు ఆమోదం తెలిపి నాలుగు తిరస్కరించారు, మరో రెండు దరఖాస్తులను పరిశీలనలో పెట్టినట్లు తెలిపారు. ఇప్పటికే మంజూరు పొంది పరిశ్రమలు ఏర్పాటు చేసిన 8 ఎస్సీ లబ్ధిదారులకు, 12 ఎస్టీ లబ్ధిదారులకు, ఒక పీహెచ్‌సీ లబ్ధిదారుడికి టీ ప్రైడ్ పాలసీ సబ్సిడీకి ఆమోదం తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జీఎం ఇండస్ట్రీస్ జ్యోతి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీఆర్‌డీవో ఉమాదేవి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

విద్యార్థుల సంఖ్యను పెంచాలి

వనపర్తి టౌన్, జూన్ 23 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్యను గణనీయంగా పెంచేందుకు ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు కృషి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో మండల విద్యాశాఖ అధికారులు, క్లస్టర్ హెచ్ఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోపాలపేట, ఏదుల, రేవల్లి మండలాల్లో విద్యార్థుల నమోదు శాతం అత్యల్పంగా ఉందని, ఇందుకు కారణాలు ఏంటని ఎంఈవోలు, క్లస్టర్ హెచ్ఎంలను ప్రశ్నించారు. అంగన్‌వాడీ కేంద్రాల నుంచి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే లా ఎంఈవోలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వారం రోజుల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని, పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని, పంపిణీ వివరాలు రోజువారీగా పంపించాలన్నారు. మ్యాథమెటిక్ సబ్జెక్ట్‌లో వెనకబడిన 10వ తరగతి విద్యార్థులకు జులై 1 నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో డీఈవో మహ్మద్ అబ్దుల్ ఘనీ, డీఈవో కార్యాలయ సిబ్బంది, ఎంఈవోలు, క్లస్టర్ హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి మాజీ మంత్రి పరామర్శ

వనపర్తి టౌన్, జూన్ 23 : జిల్లా కేంద్రానికి చెందిన మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ మాతృమూర్తి కాగితాల బాలమ్మ సోమవారం ఉదయం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హైదరాబాద్ నుంచి హుటాహుటిన వచ్చి బాలమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాలమ్మ ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలోని 23వ వార్డుకు చెందిన గోపిరెడ్డి మాతృమూర్తి రంగాపురం లక్ష్మీదేవమ్మ దశదిన కర్మ కార్యక్రమాన్ని సోమవారం నాగవరంలోని ఎస్ఎల్‌వీ గ్రాండ్ బంకెట్ హాల్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పాల్గొని లక్ష్మీదేవమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్, రమేశ్, డాక్టర్ దాని యేలు, యుగంధర్‌రెడ్డి, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, చిట్యాల రాము, తోట శ్రీను పాల్గొన్నారు.

మాజీ ఎంపీ రావుల పరామర్శ

వనపర్తి టౌన్, జూన్ 23 : జిల్లాకేంద్రంలోని మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ మాతృమూర్తి బాలమ్మ మృతిపై మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సోమవారం ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. బాలమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా రెడ్డి బీడీ నిర్వాహకులు కృష్ణారెడ్డి సతీమణి రంగాపురం లక్ష్మీదేవమ్మ దశదినకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అదేవిధంగా మాజీ కౌన్సిలర్ హెచ్ఎస్ కుమార్ మాతృమూర్తి సుభద్రమ్మ, బచ్చు రాము తండ్రి శంకరయ్య ఇటీవల మృతి చెందడంతో వారి ఇండ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులు గట్టుయాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, ఉంగ్లం తిరుమల్, జాగృనాయక్, నీల స్వామి, యుగంధర్‌రెడ్డి, నందిమల్ల రమేశ్, ఎం.డీ గౌస్, సయ్యద్ , ఖాదర్, బండారు గోపాల్, యాదయ్య, రవి సాగర్, మేస్త్రి శ్రీనివాసులు, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల, అదనపు కలెక్టర్

బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల అర్బన్, జూన్ 23 : బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన వారికి ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ పాల్గొని ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటి విడుతగా 3,500 ఇండ్లు మంజూరు అయినట్లు తెలిపారు. ఇందులో ధరూర్ మండలానికి 830ఇండ్లను కేటాయించినట్ల తెలిపారు. మధ్యవర్తి ఎవరు లేకుండా ప్రభుత్వం నుంచి వచ్చే డబ్బులను లబ్ధిదారుల వారి ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కుర్వ హన్మంత్, నాయకులు బండారి భాస్కర్, రామన్ గౌడ్, గడ్డం కృష్ణారెడ్డి, వెంకట్రా విరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, విజయ రెడ్డి ఉన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

మల్దకల్, జూన్ 23 : అంబేద్కర్ ఆశయాలను నేటి సమాజం కొనసాగించాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని పాల్వాయిలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఆయన సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు కుల మతాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ బండారి భాస్కర్, నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, జంబు రామన్‌గౌడ్, మాజీ ఎంపీపీ రాజా రెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

భరోసా కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ తోట శ్రీనివాసరావు

- ఎస్పీ తోట శ్రీనివాస రావు

గద్వాల అర్బన్, జూన్ 23 : ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎస్పీ తోట శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజవాణి కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 24 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుదారుల వినతులను ఎస్పీ నేరుగా స్వీకరించి వారి సమస్యలను ఆరా తీశారు. అనంతరం ఆయా పోలీస్‌స్టేషన్ పోలీస్ అధికారులకు బాధిత సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎస్పీ మొగిలయ్య, సీఐలు శ్రీను, రవి బాబు, టాటా బాబు ఉన్నారు.

భరోసా కేంద్రం తనిఖీ

గద్వాల అర్బన్, జూన్ 23 : మూడేండ్లుగా లైగింక వేధింపులకు గురైన మహిళలకు ఒకే గొడుగు కింద వైద్య, న్యాయ, కౌన్సెలింగ్, సైకలాజికల్ సపోర్ట్ అందిస్తూ భరోసా కేంద్రం అండగా నిలవడం అభినందనీయమని ఎస్పీ తోట శ్రీనివాసరావు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఉన్న భరోసా కేంద్రాన్ని సోమవారం ఆయన తనిఖీ చేశారు. భరోసా కేంద్రం మూడో వార్షికోత్సవాన్ని ఎస్పీ అధ్వర్యంలో భరోసా కేంద్ర సభ్యులు ఘనంగా నిర్వహించుకున్నారు. అందులో భాగంగా భరోసా డబ్ల్యూఎస్ఎన్ స్వాతి భరోసా కేంద్రంలో ఇప్పటి వరకు నమోదైన కేసుల వివరాలు, బాధితులకు అందిస్తున్న కౌన్సెలింగ్, వైద్య, విద్య న్యాయ సహాయాలతో పాటు బాధితులకు అందిస్తున్న తక్షణ ఆర్థికసాయం వివరాలను ఎస్పీకి వివరించారు. భరోసా కేంద్రానికి వచ్చిన బాధితుల్లో కొంత మంది పదో తరగతి విద్యార్థులను ప్రశంసిస్తూ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లైగింక వేధింపులకు గురైన బాధితులకు స్టేట్మెంట్ రికార్డు పకడ్బందీగా నిర్వహించడంతో పాటు మెరుగైన వైద్య, న్యాయ, కౌన్సెలింగ్ సేవలు అందించాలన్నారు. బాధిత మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు భవిష్యత్‌లో వారి కాళ్ల మీద వారు ఆర్థికంగా నిలబడేలా భరోసా కల్పించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ మొగిలయ్య, భరోసా సిబ్బంది శివాని, స్రవంతి, శ్వేత, శిరీషా, కవిత, కీర్తి ఉన్నారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.01 of 2025
Between
SHIRIRAM CHITS (P) LTD.
BR. Wanaparthy ... **Disputant**
And
Chinthakunta Anuradha and others ... **Opponents**
To
NOTICE
1. Chinthakunta Anuradha W/o Mittakadapala Krishnaiah, aged 31 years, Occ: Agriculture & Tailoring, R/o H.No.0-0, Mallaipalle (V), Chandapur, Wanaparthy - 509120.
2. Sandyapogu Sudhakar S/o S. Chinna Narasimha, aged 38 years, Occ: SGT, P.S. Janampeta (V), Pebbair Mdl, Wanaparthy Dist., (ID: 1755365), R/o H.No.4-39, Gummadam (V), Pebbair Mdl, Wanaparthy Dist. - 509104.
3. Gudise Saroja W/o Kashapogu Venkatesh, aged 54 years, Occ: Record Assistant, TSWRS & JC (B), Madanapuram (Vi & Mdl), Wanaparthy, R/o Pebbair (Vi & Mdl), Wanaparthy - 509104.
4. Mittakadapala Krishnaiah S/o M. Pedda Narsasimha, aged 36 years, Occ: Business, R/o Gopaldinne (Vi), Pangal Mandal, Wanaparthy Dist. - 509120. ...**Opponents 1 to 4**

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabub nagar on **28-06-2025** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

వేతనాలు అందక అవస్థలు పడుతున్నాం

- రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రిని కలిసిన అర్చకులు

అలంపూర్, జూన్ 23 : ఆరు నెలలుగా ధూప దీప నైవేద్య అర్చకులకు ఆరు నెలలుగా గౌరవ వేతనం అందక అవస్థలు పడుతున్నామని జోగులాంబ గద్వాల జిల్లా అర్చక సంఘం అధ్యక్షుడు చక్రవర్తి ఆచార్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సోమవారం సంఘం ఆయా జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, రాష్ట్రఅర్చక సంఘం అధ్యక్షుడు వాసుదేవ శర్మతో కలిసి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా అర్చకులు ఇబ్బందులను మంత్రికి వివరించారు. సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. స్పందించిన మంత్రి త్వరలో వేతనాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రజా ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించొద్దు

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

సమస్యలు పరిష్కరించాలని రిటైర్డ్ ఉద్యోగులు అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

గద్వాల, జూన్ 23 : ప్రజా ఫిర్యాదులపై అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి భూసంబంధమైన, రేషన్, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్ తదితర సమస్యలకు సంబంధించి 68 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే ఆశతో ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తారని వారి ఫిర్యాదులను పరిష్కరించే బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు పాల్గొన్నారు.

వారోత్సవాలు విజయవంతం చేయాలి

మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ వారోత్సవాలు విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్(స్థానికసంస్థల) నర్సింగరావు అన్నారు.సోమవారం కలెక్టరేట్‌లో మహిళా, శిశుసంక్షేమ, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దినోత్సవం వారోత్సవాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల నియంత్రణ కోసం అన్ని శాఖలు సమన్వయంతో కలిసికట్టుగా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన మానసిక, శారీరక అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని, ఇది యువత భవిష్యత్‌ను నాశనం జేస్తుందన్నారు. ఈ సంక్షోభాన్ని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు, యువతకు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే టోల్‌ఫ్రీ నెంబర్లు 14446, 100, 1908 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం మాదక ద్రవ్యాలు అనే సందేశంతో కూడిన పోస్టర్‌ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధికారులు సునంద, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఒలింపిక్‌ను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలి

వనపర్తి టౌన్, జూన్ 23 : ఒలింపిక్ క్రీడలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణిస్తూ శారీరకంగా , మానసికంగా ఎదగాలని ఎస్జీఎఫ్ కార్యదర్శి సురేందర్‌రెడ్డి, హెచ్ఎం గురురాజ్‌యాదవ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఒలింపిక్ 39 ఎడిషన్ 2025 రన్‌ను వారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నాలుగేండ్లకు ఒకసారి నిర్వహించే ఒలింపిక్స్ క్రీడల్లో ఐదు ఖండాల నుంచి క్రీడాకారులు పాల్గొని వివిధ రకాల క్రీడల్లో బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించడంతో ప్రపంచవ్యాప్తంగా పేరు సంపాదిస్తారని అన్నారు. అదేవిధంగా చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ పీడీ కుమార్, ఉపాధ్యాయులు కంటె నిరంజనయ్య, రవీందర్‌గౌడ్, శ్రీనివాసులు శెట్టి, నాగేశ్వర్‌రెడ్డ, హాకీ క్రీడాకారులు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

గద్వాలలో ఒలింపిక్ డే రన్‌ను ప్రారంభిస్తున్న డీవైఎస్‌వో

గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం

గద్వాలటౌన్, జూన్ 23 : ఒలింపిక్ క్రీడలకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరు ఉందని, అదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సహం అందిస్తుందని డీవైఎస్‌వో జితేందర్ అన్నారు. అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో సోమవారం సంబురాలు నిర్వహించారు. అందులో భాగంగా ఒలింపిక్ డే రన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణా క్రీడాకారులను గుర్తించి వారు ఉన్నతంగా రాణించేలా చూడాల్సిన బాధ్యత పీఈటీలపై ఉందన్నారు. క్రీడాకారులు నచ్చిన క్రీడను ఎంచుకుని రాణించాలని అప్పుడే గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభాకర్, బీసన్న, రజనీకాంత్, విజయ్, ఆయా క్రీడా సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

వనపర్తిలో ర్యాలీ ప్రారంభిస్తున్న దృశ్యం

వివాహిత ఆత్మహత్య

అయిజ, జూన్ 23 : కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మ హత్యకు పాల్పడిన ఘటన సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం మేరకు.. తుపత్రాల గ్రామానికి చెందిన జమ్ములమ్మ(26), తిరుమలేశ్ మధ్య ఇటీవల కుటుంబ కలహాలు చోటు చేసుకుంటున్నాయి. నాలుగురోజుల క్రితం ఇద్దరిమధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో ఇరువురు కుటుంబసభ్యులు సర్దిచెప్పారు. దీంతో మనస్తాపానికి గురైన జమ్ములమ్మ సోమవారం కుటుంబసభ్యులు పొలానికి వెళ్లగా, ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మధ్యాహ్నం ఇంటికొచ్చి చూసిన భర్తకు జమ్ములమ్మ శవమై కనిపించింది. ఎస్సై శ్రీనివాసరావు గ్రామానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు విచారణ చేసి, కేసు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు. మృతురాలికి ముగ్గురు పిల్లలు ఉన్నారు.

పెబ్బేరులో పోలీసుల కవాతు

పెబ్బేరు, జూన్ 23 : పెబ్బేరులో సోమవారం ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ పోలీసులు కవాతు నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారుల్లో వారు ఆయుధాలు చేతబట్టి తిరిగారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఈ కవాతు నిర్వహించినట్లు ఎస్సై యుగంధర్‌రెడ్డి తెలిపారు.

మద్యపానంతో జీవితాలు దుర్భరం

అలంపూర్, జూన్ 23 : మద్యపానం మానవ జీవితాల్లో బంధాలు, బంధుత్వాలు దూరం చేసి జీవితాలను దుర్భరంగా మారుస్తాయని శిక్షణ ఎస్సై నిమ్మలకుమార్ అన్నారు. సోమవారం పట్టణంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. మద్యంతాగి వాహనాలు నడపొద్దని డ్రైవర్లకు సూచించారు. కార్యక్రమంలో శిక్షణ ఎస్సై తరుణ్, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్ అంత్యక్రియలు పూర్తి

వడ్డేపల్లి, జూన్ 23 : కొంకల గ్రామానికి చెందిన రామానాయుడు చికిత్స పొందుతూ మృతి చెందగా అతడి మృతదేహాన్ని నలుగురు జవాన్లు అంబులెన్స్‌లో తీసుకొచ్చారు. అంబులెన్స్‌కు ఎదురెళ్లిన గ్రామ యువకులు మూడు కిలోమీటర్లు బైక్‌ర్యాలీ నిర్వహించి రామనాయుడు అమర్‌హై అని నినాదాలు చేశారు. భారీ ఊరేగింపు అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడి పేదరికం గురించి విని జవాన్లు చలించిపోయారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

రామానాయుడు అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

గద్వాలటౌన్, జూన్ 23 : వంద రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు సోమవారం కార్యాలయంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, టీబీ పరీక్షలు చేసి రక్త నమూనాలను సేకరించారు. కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ దశరథ్, ప్రోగ్రాం అధికారులు సంధ్యారాణి, రాజు పర్యవేక్షించారు. కార్మికులు ప్రతినెలా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బీపీ, షుగర్ తదితర వ్యాధులకు మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీడీ అధికారులు శ్యామ్‌సుందర్, సూపర్‌వైజర్లు హన్మంతు, నర్సింహులు, ఏఎన్ఎంలు మార్తా, సువర్ణ, మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ఏఎన్ఎంలు

ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

సమ్మె పత్రాన్ని డాక్టర్ భవానికి ఇస్తున్న ఆశ వర్కర్లు

మదనాపురం, జూన్ 23 : ఆశ వర్కర్లను ప్రభుత్వం మూడో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ ఆశవర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సునీత, కార్యదర్శి బుచ్చమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో జూలై 9వ తేదీన ఆశా కార్యకర్తలు సమ్మెలో పాల్గొంటారని సమ్మె పత్రాన్ని డాక్టర్ భవానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, ఆశవర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలని వారు డిమాండ్ చేశారు. సీనియార్టీప్రతిపాదికన ఆశ వర్కర్లను ఏఎన్ఎం పోస్టుల్లో పదోన్నతి కల్పించాలని, వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, 20 రోజుల సాధారణ సెలవులు ఇవ్వాలని తెలిపారు. ఆశవర్కర్లకు నేటికీ స్థిర కనీస వేతనం నిర్ణయించకుండా కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, అధ్యక్షురాలు అనసూయ, ఉపాధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి నీల మ్మ, సహాయ కార్యదర్శి లక్ష్మి, కోశాధికారి గంగ, యశోద, చెన్నమ్మ, గౌరీ, భాగ్యలక్ష్మి, పద్మ, స్పప్న పాల్గొన్నారు.

పోలీస్ ప్రజ